14 ఏళ్లలో ఏమి అభివృద్ధి చేసావు బాబు..

విలేకరుల సమావేశంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు

విశాలాంధ్ర - అరసవల్లి : ఉద్దానంలో కిడ్నీ వ్యాధులు, ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఒడిశాతో ప్రాజెక్టుపై సంప్రదింపులు, పోర్టులు, కేంద్రం మంజూరు చేసిన విద్యా సంస్థలు.. ఇలా ఎన్నో అంశాల్లో పద్నాలుగేళ్లు సీఎంగా వెలగబెట్టిన చంద్రబాబు జిల్లాకు ఏం చేసారో చెప్పగలరా అని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు నిలదీశారు. విధ్వంసం అనే మాటను ఉపసంహరించుకొని, శ్రీకాకుళం ప్రాంతానికి ఏమీ చేయలేకపోయానని ఒప్పుకొని చంద్రబాబు సిగ్గుపడాలన్నారు. శనివారం ఆర్అండ్ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు చేయలేని పనులన్నీ జగన్ చేసి చూపించారన్నారు. వంశధార ప్రాజెక్టును డిసెంబర్ చేసి సీఎం జగన్ జాతికి అంకితం చేయబోతున్నారన్నారు. రూ.4 వేల కోట్ల అతిపెద్ద పెట్టుబడితో శ్రీకాకుళం ప్రాంతంలో పోర్టు నిర్మిస్తున్న ఘనత జగన్ కే సొంతమన్నారు. ఉద్దానం సమస్య పరిష్కారానికి రూ.700 కోట్లు ఖర్చు చేసి హిరమండలం నుంచి పైపులైన్ ద్వారా శుద్ధ జలాలను అందజేస్తున్నారన్నారు. రాజశేఖరరెడ్డి హయాంలో 63 శాతం వంశధార పనులు పూర్తయ్యాయని, పద్నాలుగేళ్ల బాబు పాలనలో 22 శాతం పనులు మాత్రమే చేశాడన్నారు. వంశధార ప్రాజెక్టు రిజర్వాయర్లో 19 టీఎంసీ నింపడానికి అవసరమైన నేరేడు వద్ద కట్టాల్సిన బ్యారేజీకి ఒడిశాతో వివాదం ఉందని జగన్ ఆ రాష్ట్ర సీఎం వద్దకు వెళ్లి సంప్రదింపులు జరిపారన్నారు. తరువాత ఒడిశా ప్రభుత్వం సుప్రీం కోర్టులో మరో పిటీషన్ వేస్తే.. సమస్య పరిష్కారానికి సమయం పడుతుందేమోనని రూ.2 వేల కోట్లతో నిర్మించిన ప్రాజెక్టును ప్రజలకు అందు బాటులోకి తీసుకురావడానికి గొట్టా బ్యారేజీ వద్దే లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేసి సుమారు రూ. 170 కోట్లను కేటాయించి టెండర్లు పిలిచి, పనులు ఖరారు చేశారన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఒడిశాతో చంద్రబాబు ఏనాడైనా సంప్రదింపులు జరిపారా అని ప్రశ్నించారు. ఉద్దానంలో కిడ్నీ వ్యాధులకు భూగర్భ జలాలే కారణమని పరిశోధనలో వెల్లడి కావడంతో రూ.700 కోట్లతో హిరమండలం బ్యారేజీనుంచి నీరందించేందుకు జగన్ చర్యలు చేపట్టారన్నారు. ఉద్దానంలో కిడ్నీ సమస్యల శాశ్వత నివారణకు శుద్ధ జలాలు సరఫరా చేస్తున్నారన్నారు. ఇప్పటికే వైద్యం చేయించు కుంటున్న వారికి ప్రతి నెలా రూ. 10 వేల పె న్షన్ అందిస్తున్నారన్నారు. కిడ్నీ రిసెర్చ్ ఇనిస్టి ట్యూట్ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి పూర్తిచే శామని, మరో నాలుగు నెలల్లో ఆసుపత్రి ప్రారంభించబోతున్నామన్నారు. విభజనతో నష్టపోయిన ఏపీకి 23 సంస్థలు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తే, శ్రీకాకుళంలో ఒక్కటి కూడా ఎందుకు పెట్టలేదో చంద్రబాబు చెప్పాలన్నారు. టెక్కలి ప్రాంతంలోని ఆఫ్షోర్ ప్రాజెక్టును వైఎస్ఆర్ మంజూరు చేస్తే, చం ద్రబాబు ఆపేశారన్నారు. బుడగట్లపాలెం వద్ద రూ.400 కోట్లతో ఫిషింగ్ హార్బర్ నిర్మిస్తున్నామన్నారు. మంచినీళ్లపేట వద్ద ఫిష్ ల్యాండింగ్ సెంటర్ పనులన్నీ శరవేగంగా జరుగుతున్నాయన్నారు. బలహీన వర్గాలను అడ్డు పెట్టుకొని అధికారంలోకి వచ్చాడే తప్ప.. బలహీనవర్గాలకు చంద్రబాబు చేసిందేమీ లేదన్నారు. చంద్రబాబు విధ్వంసం అనే మాటను ఉపసంహరించుకొని, శ్రీకాకుళం ప్రాంతానికి ఏదీ చేయలేదని ఒప్పుకొని సిగ్గు పడాల్సిన అవసరం ఉందని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు.

లక్ష సంతకాల సేకరణ తోనే కిడ్నీ సమస్య పరిష్కారం

జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దాసరి రాజు

విశాలాంధ్ర - కవిటి : లక్ష సంతకాల సేకరణతోనే కిడ్నీ సమస్య శాశ్విత పరిష్కారం దిశగా జనసేన పార్టీ అడుగులు వేస్తుందని జనసేన పార్టీ ఇచ్ఛాపురం నియోజకవర్గం ఇన్చార్జ్ దాసరి రాజు తెలిపారు. ఈ మేరకు శనివారం మండలంలోని రాపాక పుట్టుగ, శవసాన పుట్టుగ, ఇంటెనుక పుట్టుగ, లండారి పుట్టుగ, శిలగాం, జమీందారీ పుట్టుగ, దాసరిపుట్టుగ గ్రామాల్లో జనసేన ఇన్చార్జ్ దాసరి రాజు ఆధ్వర్యంలో చేపట్టిన లక్ష సంతకాల సేకరణ కార్యక్రమం విజయ వంతంగా జరిగింది. మంగళవారం సంత వద్ద హనుమాన్ విగ్రహం దగ్గర దాసరి రాజు కొబ్బరికాయ కొట్టి ఆశీస్సులు తీసుకొని జన సైనికులుతో గ్రామాల్లోకి వెళ్లి, కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని తెలిపి సంతకాలు సేకరణ చేపట్టారు. దాసరి రాజుకి గ్రామాల్లో ప్రతీ ఒక్కరు తిలకాలు దిద్ది, ఆశీర్వదించి, ఈ కిడ్నీ సమస్య పై చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపారు. కొందరు కిడ్నీ బాధితులు తమ బాధలను చెప్పుకున్నారు. లక్ష సంతక సేకరణ కార్యక్రమంలో సుమారు 2000 వరకు సంతకాలు ప్రజల వద్ద నుండి సేకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ కార్యదర్శి నాగుల హరి బెహరా, కంచిలి మండల అధ్యక్షులు డొక్కరి ఈశ్వర్ రావు, మున్సిపాలిటీ 10వ వార్డ్ ఇంఛార్జి రోకళ్ళ భాస్కర్, కుసుంపురం సర్పంచ్ అభ్యర్థి అంగ సురేష్ ,తలగాన ఈశ్వర్ రావు, నర్తు జోగారావు, వల్లభ, మద్దిలి ఈశ్వర్ రావు, డి.భాస్కర్, ఎం.రవి, సాగర్, వాసు, హేమాచలపతి, రామ్మూర్తి ఎం.రాము, కృష్ణ, చిరంజీవి, లోకనాథం, రామారావు, తులసి, రాజశేఖర్, బి.భాస్కర్, సంతోష్, చందు, ప్రతాప్, మోహన్, ధనుంజయం, వాసు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయికి అర్హత సాధించిన జగతి బీవీకే విద్యార్థి

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని జగతి పూడి వెంకటరమణ విజ్ఞాన భారతి పాఠశాలకు చెందిన విద్యార్థి సూరి కార్తీక్ మట్టి నమూనాలు తయారీలో ఐదు జిల్లాల సమితి స్థాయి విశాఖపట్నంలో జరిగిన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించాడు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థి సూరి కార్తీక్ కు పాఠశాల కరస్పాండెంట్ భావన నారాయణమూర్తి, స్థల దాత పూడి వెంకటరమణ, సైక్షనిక్ ప్రముఖ ఎస్వీఎన్సి హెచ్ శర్మ, రాష్ట్రస్థాయి ఫౌండేషనల్ లెవెల్ ఇంచార్జ్ డి. రాజశేఖర్, ప్రధానాచార్య డి.డిలేశ్వరావు, సంస్కృతి జ్ఞానపరి బోధన ప్రముఖ దున్న ఢిల్లీ రావు, ప్రబంధ కారిని కమిటీ సభ్యులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థి తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

పట్టపగలే చోరీ

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : శనివారం పట్టణంలో తాళం వేసిన ఇంటిని గమనించి కొందరు చోరీకి పాల్పడిన సంఘటన చోటు చేసుకుంది. 16వ వార్డు పరిధి వసంతం వీధికి చెందిన పిలక శివప్రసాద్ ఇంటిని ఎంచుకుని చోరీకి తెగబడినట్లు చర్చ సాగుతుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉదయం పది గంటల సమయంలో టిఫిన్, కూరగాయలు కొనడానికి ఇంటికి తాళం వేసి మార్కెట్ జంక్షన్ వెళ్లి తిరిగి వచ్చేసరికి ఇంటి పెరటి గజాల తలుపు గడియ తీసి ఇంట్లో చొరబడి బెడ్ రూమ్లో ఉన్న కబోర్డ్ తాళాలులు విరగొట్టి అందులో ఉంచిన రూ॥ 2,40,000/-ల నగదు అపహరణ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడినట్లు బాధితుడి ఫిర్యాదుతో పట్టణ ఎస్సై కె.గోవిందరావు కేసు నమోదు చేసి ధర్యాప్తు ప్రారంభించారు. విషయం తెలుసుకున్న సి.ఐ ఈశ్వర చంద్ర ప్రసాద్ క్లూస్ టీంతో సంఘటనా స్థలాన్ని సందర్శించారు. కాగా రైల్వే స్టేషన్ సమీపంలో అనుమానస్పదంగా సంచరిస్తూ ఎక్కువ మొత్తంలో డబ్బు బ్యాగులో సర్దుతున్న ఓ బాలుడిని గమనించిన స్థానికుల సమాచారంతో అదుపులోనికి తీసుకుని విచారణ జరుపుతున్నట్లు స్థానికుల సమాచారం.

వరి పంటలో రాజీలేని సూత్రాలు తప్పనిసరి

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : మండలం ప్రకృతి వ్యవసాయ విభాగంలో భాగంగా సిబ్బంది గొలివివాని పేట గ్రామంలో రైతులు చేత వరి పంటలో అజోళ్లను వేయించారు. మాస్టర్ ట్రైనర్ లక్ష్మనాయుడు మాట్లాడుతూ పొలంబడి కాంపాక్ట్ బ్లాక్ అలాగే కేడర్ కాంపాక్ట్ బ్లాక్లలో అజోల్లా వేయించామని తెలిపారు. ఇది పంటలో వేయడం వలన కలుపు నియంత్రణతో పాటు పంటకు అవసరమైన నత్రజని అందిస్తుందని తెలిపారు. అలాగే కాంపాక్ట్ బ్లాక్ లలో గట్లు పైన కూరగాయలు మొక్కలను వేయించామని, వరి సాగు చేసే పంటలలో తప్పనిసరిగా రాజీలేని సూత్రాలను పాటించాలని అన్నారు.

దేశ ఔన్నత్యానికి కృషి చేయాలి : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

విశాలాంధ్ర - మెళియాపుట్టి : దేశ కీర్తి ప్రతిష్టలు ఇనుమడింప జేయడంలో గాని, దేశ ఔన్నత్యానికి ప్రతి ఒక్కరు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆదేశాలు మేరకు దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు పూర్తవుతున్న తరుణంలో ప్రతి గ్రామంలో దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ శనివారం నాడు మండలంలో గల పట్టుపురం గ్రామంలో జరిగిన నాభూమి-నాదేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. పూజాదీ కార్యక్రమాలు నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆనాడు అమరవీరుల త్యాగ ఫలమే మనము ఈనాడు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంతో ముందుకు సాగుతున్నామన్నారు. వాతావరణ సమతుల్యాన్ని పాటించే క్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు పలువురు నేతలు, అధికారులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలను స్మరించుకుందాం

విశాలాంధ్ర - కవిటి : అమరవీరుల త్యాగాలను స్మరించుకుందాం అని సర్పంచ్ పూడి లక్ష్మణరావు, గౌతమి కుమార్ మోహన్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి అన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని కవిటి పంచాయతీలోని కొత్తపాలెం, నెలవంక, మాణిక్యపురం మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా అమరుల త్యాగాలను స్మరించుకొనేలా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. సిఆర్డి ఆఫీస్ ఆదేశములు మేరకు పంచాయతీల లో శిలాఫలకం నిర్మాణాలు చేపట్టారు. భారతదేశ స్వాతంత్ర్యం కోసం అమరులైన త్యాగమూర్తులను స్మరించుకునే విధంగా కార్యక్రమాలు రూపొందించారు. నా మట్టి నా దేశం కార్యక్రమం నెలవంక, కొత్తపాలెం కస్తూరిబా గాంధీ స్కూల్ ఆవరణంలో నిర్వహించారు. అయా గ్రామాల్లో మొక్కలు నాటి నేలతల్లికి నమస్కరించారు. స్వాతంత్ర వీరులకు వందనం సమర్పించారు. అనంతరం మట్టిని పట్టుకొని ప్రతిజ్ఞ చేశారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటడం వలన పర్యావరణాన్ని పరిరక్షించు కోవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి, ఈవో వీరభద్ర స్వామి, ఏపిఎం గోవింద్, ఆర్బికె చైర్మన్ దువ్వు కృష్ణారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు డి రోజా చిన్నారెడ్డి పూడి నీలచలం, ఏపీవో భాస్కర్ రావు, టెక్నికల్ అసిస్టెంట్ శ్యాంసుందర్, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, వివిధ శాఖ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సుస్థిర సుభిక్షమైన పాలన అందించడం జగన్‌కే సాధ్యం

స్పీకర్ తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర - పొందూరు : భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ ని సుస్థిరపాలన సుభిక్షమైన రాష్ట్రంగా ఉంచే శక్తి ఒక్క జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శనివారం పొందూరు మండలం దళ్ళిపేట పంచాయతి పరిధిలోని రెడ్డి పేట గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో పాల్గొన్నారు. ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయో లేదా అని అడిగి తెలుసుకున్నారు.ఇప్పటి వరకు అందిన ప్రభుత్వ లబ్ధిని సచివాలయ సిబ్బంది తో కలసి వివరించారు. ఎవరికైనా అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందక పోతే గ్రామ సచివాలయం ను సంప్రదించాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. పలువురు పరిష్కారం కాని సమస్యలను స్పీకర్ దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత అధికారుల తో మాట్లాడి అక్కడికక్కడే వాటిని పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ని మళ్ళీ ఆశీర్వదించేందుకు అఖిలాంధ్ర ప్రజానీకం సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రతి గ్రామంలో ఇంటింటికీ వెళ్ళి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న ప్రభుత్వ పథకాల లబ్ధిని, కలిగే ప్రయోజనాలను వివరించే బాధ్యత ప్రతి ఒక్క వైసీపీ కార్యకర్త పై ఉందన్నారు. గత నాలుగు ఏళ్లలో మండలం లో ప్రతి గ్రామంలో జరిగిన అభివృద్ధిని ప్రజానీకం ముందు ఉంచేందుకు ఈ కార్యక్రమం దోహద పడిందన్నారు. పథకాల అమలులో మరింత సామర్థ్యాన్ని పెంచేందుకు వీలుగా ప్రజల నుంచి సలహాలు,సూచనలు స్వీకరించడమే లక్ష్యంగా 'గడప గడప కు మన ప్రభుత్వం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లోలుగు కాంతారావు,పి ఎ సి ఎస్ అధ్యక్షులు కొంచాడ రమణ మూర్తి,మండల పార్టీ అధ్యక్షుడు పప్పల రమేష్ కుమార్,మార్కెట్ కమిటీ చైర్మన్ బడాన సునీల్, వైస్ ఎంపీపీ ప్రతినిధి వండన సురపు నాయుడు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కిల్లాను సూర్యరావు స్థానిక సర్పంచ్ కంబాపు నీలవేణి,స్థానిక నాయకులు కంబాపు సూర్యారావు,ఎంపీటీసీ కొన్న రమణ, దళ్లి పాపి నాయుడు తదితరులున్నారు.

అభివృద్ధిలో జాతి జాగృతం కావాలి

స్పీకర్ తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర - ఆమదాలవలస : అభివృద్ధిలో ప్రపంచానికే దిక్సూచిగా భారత జాతి జాగృతం కావాలని స్పీకర్ తమ్మి నేని సీతారాం అన్నారు. 75 ఏళ్ల ఆజాద్ కా అమృత్ మహెూత్సవంలో భాగంగా శనివారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ దరి జరిగిన నా భూమి నా దేశం, నేల తల్లికి నమస్కారం, అమర వీరులకు వందనం కార్యక్రమంలో పాల్గొని స్మారక శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ అమర వీరుల త్యాగ ఫలితమే నేటి మన 75 ఏళ్ల స్వతంత్ర్య భారతావని అన్నారు. సామాజిక, సాంస్కృతిక, వైవిధ్య జీవన విధానం, భిన్నత్వంలో ఏకత్వం, అభివృద్ధిలో ఎప్పటికీ భారత జాతి ప్రత్యేకత గొప్పదని అన్నారు. కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన అనంతరం, అమర వీరుల కుటుంబాలకు, మాజీ సైనికులకు సన్మానించారు. కార్యక్రమంలో కమిషనరు ఎం.రవిసుధాకర్, ఏ.ఈ లు కె.అప్పలనాయుడు, బి.శృజన, నాయకులు బి.రమేష్ కుమార్, ఏ.ఉమామహేశ్వరరావు, ఎం.రమేష్, జె.వెంకటేశ్వరరావు, మాజీ సైనిక సంఘం జిల్లా అధ్యక్షుడు, కెప్టెన్ కె.పూర్ణచంద్రరావ పాల్గొన్నారు.

విద్యుత్ సమస్య పరిష్కారించాలి

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : శ్రీకాకుళం రూరల్ మండలంలో రాగోలు, గూడేం, లంకాం, వాకలవలస గ్రామాలులో గత 5 రోజులుగా విద్యుత్ సరఫరా సమస్య నేలకోనడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, సమస్య పరిష్కరించాలని ఐదు గ్రామాల సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు శనివారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావుకు మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. వెంటనే స్పందించిన మంత్రి ధర్మాన విద్యుత్ శాఖ ఎస్ఈతో ఫోన్లో మాట్లాడారు. తక్షణమే ఆయా గ్రామాలకు విద్యుత్ సమస్య లేకుండా చేయాలని ఆదేశించారు. అవసరమైతే వేరే చోట్ల జరుగుతున్న పనులు నిలుపుదల చేసి, అందరినీ అక్కడ కేటాయించి రాత్రికి విద్యుత్ సమస్య లేకుండా చేయాలని ఆదేశించారు. మంత్రిని కలిసిన వారిలో రూరల్ మండల సర్పంచ్ అధ్యక్షుడు రాగోలు సర్పంచ్ గేదెల చెంగల్ రావు , లంకాం సర్పంచ్ చిట్టి రవికుమార్, గూడేం సర్పంచ్ మట్ట వెంకట గోవింద్ రాజులు, ఎంపీటీసీ సభ్యులు దుందు అప్పలరాజు, వాకలవలస సర్పంచ్ బగాది మనోజ్ కుమార్, రాగోలు మాజీ సర్పంచ్ వై.గురుమూర్తి, పిఎసిఎస్ డైరెక్టర్ మొదలవలస రమణ, బొచ్చెన రాజేష్, మట్ట. నగేష్ రాజ్ తదితరులు ఉన్నారు.

అమరవీరలు త్యాగం మరువలేనిది :ఎంపీపీ నీలవేణి

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన వీరులకు జోహార్లు.. నడియాడిన నేల తల్లికి వందనాలు చేస్తూ పలువురు ప్రతిజ్ఞ చేసారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళ పూర్తయిన సందర్భంగా అజాదీకా అమృత్ మహెూత్సవ్ వేడుకల్లో భాగంగా శనివారం మండలం పల్లిసారధి, డోకులపాడు, గుళ్ళలపాడు గ్రామాల్లో 'నా భూమి- నా దేశం' కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద వీరులను స్మరిస్తూ వారికి నివాళిలు అర్పించారు. పంచప్రాణ్ ప్రతిజ్ఞ చేసారు. అలాగే మొక్కలు నాటారు. కాగా పల్లిసారధిలో స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులకు ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి, సర్పంచ్ బత్తిని కుసుమ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అహ్వానితులు ఉప్పరపల్లి ఉదయ్ కుమార్, సర్పంచ్ లు వడ్డి సరిత,ఎంపీటీసీ కొయిరి భాగ్యలక్ష్మి, పార్టీ నాయకులు బగాది శ్రీకాంత్, వడ్డీ కరుణకర్, ఢిల్లేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

చింతామణి అమ్మవారిని దర్శించుకున్న కరాటే కళ్యాణి

విశాలాంధ్ర - కవిటి : ఉద్యానవన ప్రాంత భక్తుల ఆరాధ్య దైవం శ్రీ చింతామణి అమ్మవారిని సినీనటి కరాటే కళ్యాణి శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ,ఉషోదయ యువజన సంఘ సభ్యులు సినీనటి కరాటే కళ్యాణికి శాలువాతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉషోదయ యువజన సంఘం అధ్యక్షులు పాండవ చంద్రశేఖర్,మాజీ సర్పంచ్ ఆరింగి మధు,పి లక్షణామూర్తి,పి ఉమామహేశ్వరరావు,పి అశోక్, దాస్ రౌలో,వెంకటరావు,సాగర్,కళ్యాణి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పాము కాటుకు వీఆర్ఏ మృతి

విశాలాంధ్ర - నందిగాం : ఆకుల రఘునాధపురం వీఆర్ఏ బరడ అప్పారావు 47 మృతి చెందారు. మృతిని స్వగ్రామం నందిగాం. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్వతంత్రం వేడుకల సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో పిచ్చి మొక్కలు తొలగించాలని అప్పారావుకు ఉన్నతాధికారులు ఆదేశించారు. ఆ మేరకు ఆయన శనివారం పిచ్చి మొక్కలు తొలగించేందుకు కార్యాలయానికి వెళ్లారు. తొలగిస్తున్న క్రమంలో పాము కాటు వేసింది. సీమ ఏదో కాటు వేసినట్టుందని అనుకున్న ఆయన ఇంటికి వచ్చి పడుకున్నారు. అనంతరం కొంత సమయానికి మరణించారని తెలిపారు. తాసిల్దార్ పద్మావతి వద్ద ప్రస్తావించగా అప్పారావుకు పిచ్చి మొక్కల తొలగించేందుకు ఎవరు వెళ్ళమని చెప్పారు నాకు తెలియదు ఆయనకు పాము కాటు వేసిందని నాకు తెలియదు ఆయన గుండుపోటుతోనే చనిపోయారని నాకు సమాచారం వచ్చిందని చెప్పారు.

ప్రభుత్వ విద్యా పరిరక్షణకోసం పోరాటాలు రూపొందించాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రవి

విశాలాంధ్ర - పలాస : ప్రభుత్వ విద్యా పరిరక్షణ కోసం పోరాటాలు రూపొందించాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సి. హెచ్.రవి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు గోరు వాసుదేవ్లు అన్నారు. శనివారం కాశీబుగ్గ హైస్కూల్ మైదానంలో ఎఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నూతన విద్యావిధానం పేరుతో విద్యను పూర్తిగా కాషాయకరణను మార్చే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని ధ్వజ మెత్తారు. దేశ స్వతంత్రం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధులలో విద్యార్థి నాయకులుగా ఉన్నటువంటి భగత్సింగ్ చరిత్రను విద్యార్థుల పాఠశాల నుంచి తీసి వేసి దేశ స్వతంత్ర పోరాటంలో పాల్గొనకుండా బ్రిటిష్ వారికి వత్తాసుగా పని చేసిన సావర్కర్ చరిత్రను పాఠ్యాంశంలో తీసుకకురావడానికి తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. జాతీయ నూతన విద్యావిధానంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విలీనాన్ని తక్షణమే ఆపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అలాగే జీవో నెం.117ను రద్దు చేయాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలపై పోరుబాట సాగించాలని పిలుపునిచ్చారు. అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ 88వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గుణశేఖర్, పవన్, మనీ, సాయి, ప్రదీప్, మోహన్, కృష్ణ, దేవరాజు, ప్రసన్నలు పాల్గొన్నారు.

కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా నేషనల్ లైబ్రేరియన్స్ డే

విశాలాంధ్ర - శ్రీకాకుళం : నగరంలోని ఎల్ఐసి కార్యాలయం ప్రక్కన ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా నేషనల్ లైబ్రేరియన్స్ డే ను నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ బిఎస్ చక్రవర్తి, ప్రిన్సిపాల్ కెశివశంకర్, డా ఎస్ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూల మాల వేసి అంజలి ఘటించారు. శివ శంకర్ మాట్లాడుతూ ఒక కళాశాలకు లైబ్రేరి హృదయం వంటిదని దాన్ని నిర్వహించే లైబ్రేరియన్ చాలా ముఖ్యమైన వారని అన్నారు. అదేవిధంగా రంగనాథన్ గ్రంథాలయాలు కోసం చేసిన సేవలను కొనియాడారు. రంగనాథన్ ప్రవేశ పెట్టిన ఫైవ్ లా స్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ లైబ్రరీ సైన్స్ కు ఒక ముఖ్య గ్రంథం వంటిదని అన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి రంగనాథన్ జయంతి ని జాతీయ లైబ్రేరియన్స్ డే గా నిర్వహించుకుంటున్నామని అన్నారు. కళాశాల లైబ్రేరియన్ కమల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థినిలు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు, నేటి యువత పుస్తక పఠనం పై ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ పిఓ మజ్జి శ్రీనివాసరావు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

నాభూమి.. నాదేశం శిలఫలకాన్ని ఆవిష్కరించిన మహిళా అధ్యక్షురాలు మానస చిరంజీవి

విశాలాంధ్ర - రణస్థలం : మండలం వల్లభరావుపేట పంచాయతీ లో నా భూమి.. నా దేశం నేల తల్లికి నమస్కారం.. వీరులకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రణస్థలం మండల మహిళా అధ్యక్షురాలు గురాన మానస చిరంజీవి పాల్గొని దేశం కోసం ప్రాణాలర్పించినటువంటి, స్వాతంత్ర సమరయోధులను, యుద్ధ వీరులను స్మరించుకుంటూ నా భూమి నా దేశం - నేలతల్లి కి నమస్కారం.. వీరులకు వందనం శిలా ఫలకం ఆవిష్కరించారు. అనంతరం నా భూమి నా దేశం ప్రతిజ్ఞ చేసి మట్టి సేకరించి మొక్కలు నాటారు. మట్టి ప్రమిదలో దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఆగస్టు 14వ తేదీ నాటికి ప్రతి ఒక్కరి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని అన్నారు. అమర వీరుల పిల్లల తల్లిదండ్రులు సుబ్బారావు, తవిటి నాయుడు, అనసూయ దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, బలరాం, సచివాలయం కన్వీనర్ లు మహంతి, సత్యనారాయణ గడిబలరామ్, మండల ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో శ్రీనివాసునాయుడు, ఎన్ఆర్ఈజీఎస్ జేఈ గౌరి శంకర్, టెక్నికల్ అసిస్టెంట్ విక్రమ్, సచివాలయం సిబ్బంది, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీలను ఆదుకోవాలి : వికాస్ పరిషత్ అధ్యక్షులు జగన్

విశాలాంధ్ర - మందస : మండలంలో గల ఆదివాసీలను ఆదుకోవాలని ఆదివాసీ వికాస్ పరిషత్ అధ్యక్షులు జగన్ అన్నారు. శనివారం మందస మండల అంబేద్కర్ విజ్ఞాన్ భవన్ వద్ద జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మొన్నటి ప్రపంచ ఆదివాసీ దినోత్సవంనకు సంఘానికి పిలుపునివ్వలేదని, మండలంలో గిరిజనులకు జరుగుతున్న అన్యాయాలపై, భూ ఆక్రమణలపై సంఘాలతో పాటు గిరిజన ప్రజాప్రతినిధులు మాట్లాడాలని అన్నారు. ఆదివాసీ సంఘం అంటే ఒక రాజకీయ పార్టీకి సంబంధించినది కాదని అన్నారు. అలాగే ఆదివాసీ వికాష పరిషత్కి ఆర్థిక అసమానతలను అదిగమించేందుకు ఎంతగానో సహకరించిన ఎస్బిఐ క్యాషియర్ సవర శంకరరావు మందస నుంచి పలాస బదిలీపై వెళ్లడంతో ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో జగన్, డొంబురు, గణేశ్వరరావు, దండాసి, జైరాం, సోమలయ్య, అప్పారావు, అబ్రహం, విజయ్, నారాయణ, కిరణ్, కామయ్య, సోమేష్, ఉమాబిశ్వాల్, నీలకంఠం, భువనేశ్వరరావులు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధితో యువతి మృత్యువాత

విశాలాంధ్ర - కాశీబుగ్గ : కిడ్నీ వ్యాధితో యువత మృత్యువాత పడుతున్నారని, కిడ్నీ వ్యాధిగ్రస్తులను ప్రభుత్వం విస్మరించిందని జిల్లా కౌలు రైతు సంఘం నాయకులు బమ్మిడి ఆనంద్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండలంలో గొల్లమాకన్నపల్లి గ్రామానికి చెందిన రాపాక చినవెంకటరావు, మందస మండలం వరదరాజపురం గ్రామానికి చెందిన కొత్తపల్లి స్పందన ఇటీవల కిడ్నీ వ్యాధితో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బమ్మిడి ఆనంద్, సిపిఐ ఎం.ఎల్ లిబరేషన్ రాష్ట్ర నాయకులు బొడ్డు వాసుదేవరావు, సిపిఎం నాయకులు ఎన్.మోహనరావు మృతుల కుటుంబాలను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిడ్నీ రోగులను అందుకుంటున్నామని, 10 వేల రూపాయలు పింఛను ఇస్తున్నామని గొప్పలు చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రతి కిడ్నీ వ్యాధిగ్రస్తునికి పింఛను అందడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి కిడ్నీవ్యాధితో మృతి చెందిన కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

నేడు యోగా పోటీలు : నేషనల్ యోగా స్పోర్ట్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : నగరంలోని పీఎన్ కాలనీలోని న్యూసెంట్రల్ స్కూల్లో నేషనల్ యోగా స్పోర్ట్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు గొండు శంకర్ ఆధ్వర్యంలో యోగా పోటీలు ఈ నెల 13న ఆదివారం నిర్వహించనున్నామని నేషనల్ యోగా స్పోర్ట్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు గొండు శంకర్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కావున యోగా పోటీల్లో పాల్గొనాలనుకునే క్రీడాకారులు ఉదయం తొమ్మిది గంటలకు న్యూసెంట్రల్ స్కూల్ వద్దకు చేరుకోవాలన్నారు. ఈ పోటీలు సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించనున్నామని చెప్పారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గొండు శంకర్ కోరారు.

విద్యార్థులలో ప్రతిభను గుర్తించడమే మా లక్ష్యం

ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు

విశాలాంధ్ర - అరసవల్లి : విద్యకు ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల సంకల్పాన్ని నెరవేర్చడమే. తన తండ్రి ఎర్రన్నాజ యుడుకు తానిచ్చే గొప్ప గౌరవంగా భావిస్తానని ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ఈ మేరకు ఎర్రన్న విద్యాసంకల్పం పేరిట పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక గ్రాండ్ హెూటల్లో శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ దేశా నికి చెందిన ఎందరో ఉన్నతమైన వ్యక్తులు పేదరికం నుంచి వచ్చారని, విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం వల్లే ప్రముఖులుగా ప్రపంచంలో గుర్తింపు పొందారన్నారు. జిల్లాలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు పోటీ వరీక్షల్లో మరింతగా రాణించేలా ప్రోత్సహించాలన్నదే ఎర్రన్న విద్యాసంకల్పం లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భం గా వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన మెటీరియల్ను పంపిణీ చేశారు. గ్రూప్స్, పోలీసు, డీఎస్సీ తదితర అంశాల్లో ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న 300 మంది అభ్యర్థులకు ఆయా అంశాల్లో ఉప యోగపడే పుస్తకాల కిట్లను అందించారు. అలాగే నియోజకవర్గానికి ముగ్గురు అభ్యర్థులు చొప్పున ఏడు నియోజకవర్గాలకు 21 మందిని ఎంపిక చేసి ఒక్కొక్కరికి రూ.10వేలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవరావు మాట్లాడుతూ నాణ్యమైన విద్యతో విద్యార్థులకు మంచి భవిష్యత్ కలుగు తుందని, అప్పుడే వారు ఎంచుకున్న లక్ష్యాలను సాధించగలరన్నారు. నియోజకవర్గ గుండ లక్ష్మీదేవి మాట్లాడుతూ విద్య మనిషిని ఎంతో ఉన్నత స్థానంలో నిలబెడుతుందన్నారు. టీడీపీ నాయకులు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, డాక్టర్ జామి భీమశంకర్, కొర్ను నాగార్జున ప్రతాప్, చౌదరి బాబ్జీ, సర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షులు గొండు శంకర్, మెట్ట సుజాత, పీవీ రమణ, టీడీపీ నగర అధ్యక్షులు మాదారపు వెంకటేష్, పొట్నూరు వెంకటరమణలున్నారు.

మహారాజ శ్రీ బొబ్బిలి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP 8/2021 OS 11/2015

సుంకరి వసుందర దేవి..... Dhr
చందక అప్పారావు వగైరా...... Jdr
TO
JDr No.3 చందక వెంకటరమణ, 36 సంవత్సరాలు
S/O అప్పారావు
చాకలి వీధి, బొబ్బిలి
JDr No.3. చందక రామకృష్ణ 31 సంవత్సరాలు
S/O అప్పారావు
ఖాలారి వీధి
శ్రీకాకుళం

పై నెంబరు E.P మీరు హాజరగుటకు గాను తే.14.8.2023 దీన వాయిదా అయి ఉన్నది. ఆ దినము మీరు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని మీ యొక్క అధీకృత ఏజెంటు ద్వారా గాని కోర్టులో హాజరై మీ యొక్క వాదనను దాఖలు చేసుకోగలరు. తప్పిన యెడల మీ పరోక్షమున పరిహరించబడును

(శ్రీ కోర్టువారి ఆదేశములతో)

తిరుపతి పాణిగ్రాహి
అడ్వకేట్
Dhr తరుపున అడ్వకేట్
బొబ్బిలి

విద్యా రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట : మంత్రి చెల్లబోయిన గోపాలకృష్ణ

విశాలాంధ్ర - ఆమదాలవలస : రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి ఇతోధికంగా ప్రాధాన్య తిస్తుందని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రాంగణంలో శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల రెసిడెన్షియల్ జూనియర్ కళా శాలను బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణతో కలిసి సభాపతి తమ్మినేని సీతారాం ప్రారంభించారు. నాడు- నేడు కార్యక్రమం ద్వారా విద్య రంగానికి మౌలిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశు ద్ధితో పని చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో వైసిపి సర్కార్ ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిస్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు పలు యాజమాన్యాల పరిధిలో కొనసాగుతున్న పాఠశాలలు, కళాశాలలు గత నాలుగేళ్లుగా ఉన్నత ప్రమాణాలతో విద్యను అందిస్తు న్నాయన్నారు. కార్పొరేట్ జూనియర్ కళాశాలలకు ధీటుగా బీసీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను తీర్చిదిద్దాలని కోరారు.నూతన విద్యా విధానం ద్వారా రాష్ట్రంలో విద్యారంగంలో బోధన, అభ్యసన విధానంలో సంపూర్ణ మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. పేదవాడు పేదవాడిగా ఉండకూడదని, వారు సమాజాన్ని శాసించే స్థాయికి తీసుకు రావాలన్నది ముఖ్యమంత్రి ఉద్దేశం ఉన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి వెనుకబడిన విద్యార్థి విజయ సోపాన మార్గంలో పయనించాలనే తపనతో, ప్రతి ప్రాంతంలోనూ ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించే విద్య సంస్థలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టిందన్నారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో పలు ఉన్నత పదవులు అలంక రించానన్నారు. ఆరుసార్లు తనను శాసన సభ్యునిగా గెలిపించిన నియోజకవర్గ ప్రజానీకానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నికల్లో ఓటమి చూసిన సందర్భంలోనూ ప్రజలతోనే ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి పాటు పడ్డాన న్నారు. నీతివంతమైన రాజకీయాలే ప్రజాక్షేత్రంలో శాశ్వతంగా నిల దొక్కుకునేలా చేస్తుందన్నారు. బీసీ సంక్షేమ మంత్రి చెల్లబోయిన గోపాలకృష్ణ మాట్లాడుతూ... చైతన్యవంతులైన విద్యార్థులే భవిష్యత్తు భారత ప్రతీకలుగా నిలుస్తారన్నారు. బీసీలుగా పుట్టి,బీసీలుగా పెరిగి, బీసీలుగా సామాజిక ప్రగతిలో ముఖ్య భూమిక పోషించేలా విద్యార్థులు ఎదగాలన్నారు. నిమ్న వర్గానికి చెందిన ప్రజానీకానికి అక్షరాభ్యాసం చేయించిన సావిత్రిబాయి పూలే అభినవ సరస్వతిగా దశాబ్దాల క్రితమే నిలిచారన్నారు. మహిళా విద్యకు, బాలిక సభ్యులకు బీజం వేసిన ఆమె చారిత్రక ప్రశస్తని పొందారన్నారు. ఆమె భర్తగా జ్యోతిరావు బాయి పూలే బీసీల అభ్యున్నతికి ఇతోధికంగా కృషి చేశారన్నారు.బిసి కులాల అభ్యున్నతికి నేటి ప్రభుత్వాలు చేస్తున్న ప్రతి ఆలోచనలోనూ, జ్యోతిరావు పూలే ఆశయం దాగి ఉందన్నారు. బీసీ కులాలకు చెందిన విద్యార్థులు అత్యున్నత ఇంజనీరింగ్, మెడిసిన్, ఎంసీఏ, ఎంబీఏ వంటి కోర్సులు చదువుకొని..గత కొన్నేల్లుగా ఉన్నత స్థాయిలో నిలదొక్కుకున్నారంటే దానిలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్

రెడ్డి పాత్ర ఉందన్నారు.దివంగత సీఎం ఇచ్చిన ఫీజు రియంబర్స్మెంట్ పథకంతో వేలాదిమంది బీసీ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకునేందుకు ఆలంబనగా నిలిచిందన్నారు. బీసీలను అణగ దొక్కేందుకు గత ప్రభుత్వాలు కుటిల ప్రయత్నాలు సాగించాయన్నారు. బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలలు, పాఠశాలలు ఏర్పాటు ద్వారా బీసీ విద్యార్థులు అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. బీసీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు ఐఐటీలు, ఎయిమ్స్ వంటి ప్రఖ్యాత జాతీయ విద్యా సంస్థల్లో ప్రవేశాలు పొందేందుకు ఇప్పటి నుండే కష్టపడి చదవా లన్నారు. తండ్రిని మించిన తనయు డిగా బీసీల అభ్యున్నతికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పలు చర్యలు చేపట్టారన్నారు. 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వాటికి చైర్మన్ లను నియ మించారన్నారు. కార్పొరేషన్ల ద్వారా ఆయా కులాల అభివృద్ధికి కృషి చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. తమ్మినేని సీతారాం వంటి సీనియర్ నేతను శాసనసభకు పంపించడం ఆముదాలవలస ప్రజా నీకం యొక్క చైతన్యాన్ని తేటతెల్లం చేస్తుందన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం గల తమ్మినేని ద్వారా నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం అన్నారు.తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్, కళింగ కార్పొరేషన్ చైర్మన్ అందవరపు సూరిబాబు, స్థానిక సంస్థలు ఎమ్మెల్సీ నర్తు రామారావు, పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి, మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి, బీసీ వెల్ఫేర్ సెక్రెటరీ కృష్ణమోహన్ మాట్లాడుతూ మహోను భావుడు చరిత్రలో గుర్తుండిపోయే వ్యక్తి జ్యోతిరావు పూలే పేరుతో ఆమదాలవలసలో బాలికల జూనియర్ కళాశాలను ప్రారంభించడం సంతోషించదగ్గ విషయం అని అన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న జూనియర్ కళాశాలలు ప్రగతి పథంలో పయనిస్తు న్నాయన్నారు. వచ్చే విద్యా సంవత్సరంకు సైన్స్ గ్రూపులతోపాటు వృత్తి విద్య కోర్సులను ఇక్కడ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటా మన్నారు. నాణ్యమైన విద్య అందించేందుకు బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు కృషి చేస్తామని తెలిపారు. విద్య కోసం, విద్య అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా విద్యారంగం ప్రగతి మార్గంలో తీసుకువెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ డిఒ శాంతి, బిసి వెల్ఫేర్ అధికారిని అనురాధ, రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్ ఎంపీపీలు, జడ్పీటిసి, పిఎసిఎస్ అధ్యక్షులు, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్, తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని మంత్రికి జర్నలిస్టు సంఘాలు వినతి

విశాలాంధ్ర - ఆమదాలవలస : జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణను ఏపీడ బ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొంక్యాన వేణుగోపాల్, జాప్ జిల్లా అధ్యక్షుడు జి. షణ్ముఖరావు కోరారు. ఈ మేరకు ఆమదాల వలసలో మంత్రిని కలిసి జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రం శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో 1200 మందికి పైగా పాత్రికేయులు ఉన్నారని, గతంలో వీరందరికీ అక్రిడిటేషన్లు మంజూరు చేసేవా రన్నారు. గత ఏడాది 542 మందికి మాత్రమే అక్రిడిటేషన్లు మంజూరు చేయగా, ప్రధాన పత్రికలుగా ప్రభుత్వం గుర్తించిన వాటికి అన్ని మండలాలకు చెందిన విలేకరులకు అక్రిడిటేషన్లు ఇవ్వగా, ఆ తర్వాత క్రమంలో ఉన్నవాటిగా గుర్తించిన వాటికి 21 చొప్పున, చిన్న మధ్యతరహా పత్రికలకు, లోకల్ ఛానల్స్కు కేవలం రెండు మాత్రమే మంజూరవుతున్నాయని మంత్రికి వివరించారు. గతం మాదిరిగానే అన్ని నియోజక వర్గ కేంద్రాల్లోనూ చిన్న, మధ్యతరహా పత్రికల విలేకరులకు, లోకల్ పేపర్స్ డెస్క్ జర్నలిస్టులకు, లోకల్ ఛానల్స్ విలేకరులకు అక్రిడేషన్లు మంజూరు చేయాలని కోరారు. పాత్రికేయ వృత్తిలో నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారు ఎక్కువ మంది ఉన్నందున జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్లు, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. 2024 లోక్సభ, శాసనసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో న్యూస్ కవరేజ్కు వెళ్లనున్న విలేకరులలో అక్రిడిటేషన్లు లేనివారికి సెక్యూరిటీ పరంగా ఐడెంటిటీ విషయంలో ఇబ్బందులు ఎదురు కానున్న నేపథ్యంలో అర్హులైన జర్నలిస్టు లందరికీ అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని విన్నవించారు. మంత్రికి వినతి పత్రం ఇచ్చిన సమయంలో శాసన సభాపతి తమ్మినేని సీతారాం, కేంద్రమాజీ మంత్రి కిల్లి కృపారాణి అక్కడే ఉన్నారు. మంత్రిని కలిసిన వారిలో వీడియో జర్నలిస్టు యూని యన్ అధ్యక్షుడు టెంక శ్రీను, బొడ్డేపల్లి సూర్యారావు, శివాజీ, నాగు, కిల్లాడ రాజు తదితరులు ఉన్నారు.

హోంగార్డులకు రైన్ కోట్స్ పంపిణీ చేసిన డా. ధానేటి శ్రీధర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : డాక్టర్ వృత్తిలో ఉంటు పోలీసులు డైనిందాక విధి నిర్వహణలో ఉన్న సాధక బాధలు తెలుసుకుని వర్షాలు పడే సమయంలో హెూంగార్డులకు ఎంతోగానో ఉపయోగపడే రైన్ కోట్స్ ఇవ్వడానికి డాక్టర్.దానేటి శ్రీధర్ ముందుకు రావడం ఎంతో అభినందనీయమని జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక కొనియాడారు. శనివారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలో పనిచేస్తున్న హెూంగార్డులకు డాక్టర్. దానేటి శ్రీధర్ ఆర్థిక సహకారంతో కొనుగోలు చేసిన రైన్ కోట్స్ ను జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇటీవల ఆర్థికంగా వెనకబడిన పేద విద్యార్థులకు స్కాలర్షిప్ అందించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్న డాక్టర్ శ్రీధర్ సేవలు మరువలేనవి అని ఎస్పీ పేర్కొన్నారు. పోలీస్ శాఖకు మీ వంతు సహకారాన్ని అందిం చాలని కోరిన వెంటనే ఆయన స్పందించి వర్షాకాలంలో హెూంగార్డు లకు ఎంతగానో ఉపయోగపడే 300 రైన్ కోట్స్ ఇవ్వడానికి ముందుకు వచ్చారని ఎస్పీ తెలిపారు. అంతేకాకుండా హెూం గార్డ్ పిల్లలు డిగ్రీ తదితర ప్రొఫెషనల్ కోర్సులు చదువుకోడానికి ఆర్థిక సోమత లేనియెడల డాక్టర్ శ్రీధర్ ను సంప్రదిస్తే ఆర్థిక సహకారం చేయటానికి ఆయన ఎల్లవేళలా అందుబాటులో ఉంటారుని ఎస్పీ తెలిపారు. డాక్టర్ దానేటీ శ్రీధర్ మాట్లాడుతూ జిల్లా పోలీసు యూనిట్ అధికారిణిగా పోలీసు సిబ్బంది సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టారు. జిల్లా పోలీసు యంత్రాంగన్నీ ఒక కుటుంబంలా భావించి ముందుకు తీసుకువెళ్లి అందరు మన్నాన్నలు పొందుతు న్నారుని కొనియాడారు. ఇందులో భాగంగా హెూంగార్డులకు మీవంతు సహకారాన్ని అందించాలని కోరగా నా వంతు ఓ చిన్న సహకారాన్ని హెూంగా ర్డులకు అందించానిన్నారు.ప్రతి ఏటా 20లక్షల రూపాయలు హెూంగార్డుల పిల్లలు ఉన్నత చదువులు కోసం ఈ ఏడాది నుంచి కేటాయిస్తున్నానని తెలిపారు. అనంతరం జిల్లాలో పనిచేస్తున్న హెూం గార్డలకు రైన్ కోట్స్ జిల్లా ఎస్పీ,శ్రీధర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి జే తిపే స్వామి డిఎస్పిలు ఎస్ వాసుదేవ్ వై.శృతి, డి.ప్రసాదరావు,ఆర్ఐ ఉమా మహేశ్వరావు హెూంగార్డ్స్ పాల్గొన్నారు.

అధిక దిగుబడులు సాధించవచ్చు : వ్యవసాయధికారి దానకర్ణుడు

విశాలాంధ్ర - మెళియాపుట్టి : శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం, వ్యవసాయ సిబ్బంది సూచనలు, సలహాలు పాటించి గ్రామాలలోని సేద్యం చేస్తున్న రైతులు పంటలను అధిక దిగుబడులు సాధించ వచ్చునని వ్యవసాయ ఆధికారి దానకర్ణుడు అన్నారు. రామచంద్రపురం రైతు భరోసా కేంద్రం పరిధిలో గ్రామ వ్యవసాయ సహాయకులు నరేంద్ర ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్సార్ పొలంబడి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ డాక్టర్ వైయస్సార్ పొలంబడి కార్యక్రమం 14 వారాలపాటు నిర్వహించడం జరుగు తుందని, ఈ 14 వారాలపాటు రైతులు వివిధ దశల్లో చేపట్టవలసిన సమీకృత వ్యవసాయ పద్ధతులు, చేపట్టవలసిన అంశాలు గూర్చి తెలియజేశారు. పంటలను తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడును ఎలా సాధించుకోవాలి, తదితర అంశాలపై మాట్లాడారు. పొలంబడిలో భాగంగా రైతులను బ్యాలెట్ బాక్స్ పరీక్ష ద్వారా రైతు వ్యవసాయ పంటల్లో పరిజ్ఞానాన్ని అంచనా వేసి, నిత్య శాస్త్రవేత్తలుగా మార్చడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నరు. మిత్ర పురుగులను సంరక్షించి వాటి ద్వారా శత్రు పురుగులను ఎలా నాశనం చేసుకోవాలో తెలిపారు. అవసరానికి మించి ఎరువులు, పురుగు మందులు పిచికారి చేయవలసిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సదుపాయకర్త చిన్నింటి అప్పారావు పొలంలో కాలిబాటలో తీసే విధానం గురించి వివరించారు. రైతు లందరినీ సమన్వయం చేసి నిర్ణయా త్మకంగా శక్తిగా పెంపొందించడమే దీని ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ధికారి దానకర్ణుడుతో పాటు సర్పంచ్ వసంత కుమారి, గ్రామ వ్యవసాయ సహాయకులు నరేంద్ర, సమన్వయకర్త చిన్నింటి అప్పారావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వినియోగానికి సిద్ధమౌతున్న బాహుదా వంతెన

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : అక్రమ రవాణాదారులు, పర్యవేక్షక శాఖల నిర్లక్ష్యంతో బాహుదా వంతెన కుప్ప కూలి పోయిన సంఘటన పాఠకులకు విధితమే. దాంతో నేటి వరకూ చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఐదు నిమిషాల్లో ఊరిని దాటి వెళ్ళగల్గిన పరిస్థితికి మించి ఐదు కిలోమీటర్ల దూరం చుట్ట తిరిగి జాతీయ రహదారి మీదుగా వాహనాల రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి ఎదురైంది. ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్ డీజల్ ధరల భారంతో ఖర్చు పెరగడమే కాక సమయం కూడా ఎక్కువే పట్టేది. దాంతో బాహుదా వంతెన పునురుద్ధరణ పనులు తక్షణం చేపట్టి వినియోగం లోకి తీసుకుని రావాలనే ప్రతిపక్షాలు, ప్రజల డిమాండ్కు అనుగుణంగా చేపట్టిన పునురుద్ధరణ పనులు పూర్తి కావచ్చాయి. పూర్వం ఉండే ఇనుప ఫ్లాట్ఫారం కూలిపోగా ఆ ప్రాంతంలో ఇరువైపులా గోడలు నిర్మించి కాంక్రీట్ మట్టితో నింపి పైన రోడ్డు ఏర్పాటు చేసారు. దాంతో వంతెన ఒకట్రెండు రోజుల్లో వినియోగంలోకి రానుంది. గ్రానైట్ రాళ్ళ లోడుతో భారీ వాహనాటు పట్టణం గుండా ఎలా రాగలిగాయి, రవాణాదరులు ఏ ధైర్యంతో జాతీయ రహదారిని కాదని పట్టణం గుండా రవాణా సాగిస్తున్నారు, కాలం చెల్లిన వంతెన రక్షణ విస్మరణ బాధ్యులపై చర్యలు తదితర అంశాలు మాత్రం మరుగనపడిపోయాయనే వాదన ప్రజల్లో ఉంది. సంబంధిత వ్యక్తుల పై ఏ మేరకు చర్యలు తీసుకున్నా, విస్మరించినా మరోసారి ఇటువంటి పరిస్థితులు పునరావృతమై, ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా సంబంధిత శాఖలు చూడాల్సిన అవసరం చాలా ఉందని స్థానికులు కోరుతున్నారు.

స్వతంత్ర ఉద్యమంలో సిక్కోలు నేతల కీలక పాత్ర

పుస్తక ఆవిష్కరణలో రాష్ట్ర మంత్రి సీదిరి

విశాలాంధ్ర - పలాస : స్వతంత్ర ఉద్యమంలో సిక్కోలు నేతల కీలకపాత్ర పోషించారని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. కాశీబుగ్గ ప్రైవేట్ కళ్యాణ మండపంలో శనివారం కుత్తుమ్ వినోద్ కుమార్ రచించిన "స్వాతంత్రోద్యమంలో సిక్కోలు వీరులు" అనే పుస్తకాన్ని మాజీ వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ జుత్తు తాతారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి డా. అప్పలరాజు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన సమర యోధులను అన్వేషించి పుస్తకాన్ని రచించిన కుత్తం వినోద్ కుమార్ కు అభినందనలు తెలిపారు.జిల్లాలో ఇంకా ఎంతో మంది సమరయోధులు ఉన్నారని వారిని కూడా గుర్తించవలసిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో కుత్తం హేమావతి, డాక్టర్ జి. లీల వరప్రసాద్ రావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబురావు, రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోదండ కృష్ణ , సిక్కోలు జానపద సాహిత్య కళావేదిక అధ్యక్షులు రాపాక ధనరాజు, వంకల రాజారావు, బత్తిని లక్ష్మణ్, కుత్తం అజయ్ కుమార్, పోతనపల్లి కుసుమ, జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల హక్కులు సాధనకై ఉద్యమించాలి

విశాలాంధ్ర - టెక్కలి : నిరుద్యోగుల హక్కులు సాధనకై ఉద్యమించాలని నిరుద్యోగ పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలసముద్రం సూర్యం పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక, నాన్ టీచింగ్ పోస్టులు రెండు లక్షల 50 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో పని చేయుచున్న, అధ్యాపక సిబ్బందికి వారికే శ్రమకు తగిన జీతం ఇవ్వాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, డీఎస్సీ, జె ఎల్, డి ఎల్ గ్రూప్ 1 గ్రూప్ 2 ఉద్యోగాలకు తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని,నిరుద్యోగుల కొరకు ప్రత్యేకమైన శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన వారికి శిక్షణ అనంతరం ఉద్యోగాలు ఇవ్వాలని, కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించాలని, మా ఉద్యోగం, మా సంతకం అనే నినాదంతో ముందుకు పోవాలని పిలుపునిచ్చారు.

వెనుకబడ్డ వారికి ప్రాధాన్యత పెంచాలి

విశాలాంధ్ర - పొందూరు : రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న వెనుకబడిన తరగతులవారికి ప్రభుత్వంలో, ఇతర రంగాలలో ప్రాధాన్యతను మరింత పెంచాలని మండలం తోలాపి. గ్రామానికి చెందిన అఖిలభారత వెనుకబడిన తరగతుల సమాఖ్య(ఏఐబిసిఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పప్పల రామ్మోహన్ కోరారు. ఎంజేపీ జూనియర్ బాలికల కళాశాల ప్రారంభోత్సవానికి శనివారం శ్రీకాకుళం వచ్చిన రాష్ట్ర బీసీ వెల్ఫేర్ సంక్షేమశాకామాత్యులు సీహెచ్ వేణుగోపాలకృష్ణను కలిసి వినతి అందించారు. ఈ సందర్భంగా మంత్రిని, స్పీకర్ తమ్మినేని సీతారాంను ఏఐబీసీఎఫ్ తరుపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా బీసీ ఫెడరేషన్ నాయకులు బొడ్డేపల్లి దామోదరరావు, కె. వెంకటరావు,పి.మల్లేశ్వరరావు, కెవిఎస్ నాయుడు, పి. అప్పలనాయుడు. పి. రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నా దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరులకు జోహార్లు

ఎమ్మెల్యే రెడ్డి శాంతి

విశాలాంధ్ర - హిరమండలం : నా భారత దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులకు జోహార్లు జోహార్లు అని పాతపట్నం నియోజకవర్గశాసన సభ్యులు రెడ్డి శాంతి నివాళులు అర్పించారు.. శనివారం మండలో ఒంద్రం హిరమండలం మేజర్ పంచాయతీ మోనింగి వారి చెరువు గట్టు పై నామట్టి - నాదేశం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహించిన కార్యక్రమం నకు ఎమ్మెల్యే శాంతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరులకు మన స్ఫూర్తిగా స్మరించుకోవాలని పిలుపు నిచ్చారు. అనంతరం పంచాయతీ కి చెందిన అమర వీరుల వారసులను సన్మానించారు. ప్రజలు, నాయకులు. ఉపాధి సిబ్బంది చే నాదేశంనా తోటి వారి కోసం ప్రాణాలు అర్పిస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి జి చిట్టీ రాజు, ఏపిడి అనురాధ, మండల వైస్సార్సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, ఎంపీడీఓ బి శైలజ, పిఎసిఎస్ అధ్యక్షులు అంధవరం సురేష్, ఏ పి ఓ ఏ శ్రీనివాస్ రావు, వైస్సార్సీపీ నాయకులు వై ప్రసాద్ రావు, పుల్లా రమణ, గొర్లె సురేష్, నక్క ఆనంద్, పొట్నూరు సింహ చలం, ఎస్ ఆర్ ఈ జి ఎస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీవీ విభాగంలో టీకేఎం రూమియన్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - శ్రీకాకుళం : బీఎంపీవీ సెగ్మెంట్లోకి తాము నూతనంగా విడుదల చేసిన విడుదల చేసిన రూమియన్ నిలుస్తుందని టీకేఎం ప్రాంతీయ ప్రతినిధి తెలిపారు. టొయోటా కిర్లోస్కర్ మోటార్ రూమియన్ ఆవిష్కరణ సభలో ఆయన మాట్లాడుతూ పూర్తి సరికొత్త టొయోటా రూమియన్ విభిన్నమైన వినియోగదారు ప్రాధా న్యతలు అనుగుణంగా పెట్రోల్ వేరియంట్కు 20.51 కిమీ/లీటర్, దాని సీఎన్జీ వేరియంట్కు 26.11 కిమీ/కేజీ అద్భుతమైన ఇంధన సామ ర్థ్యాన్ని నిర్ధారిస్తుందన్నారు. మాన్యువల్ ఆటోమేటిక్ ఔత్సాహికులిరువురికీ అందుబాటులో ఉందని, పూర్తి సరికొత్త టయోటా రూమియన్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్మిషన్ మృదువైన 6-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్మిషన్ ఎంపికతో సౌకర్యవంతమైన డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుందన్నారు. దీని స్టైలిష్ ప్రీమియం బాహ్య డిజైన్, విశాలమైన సౌకర్యవంతమైన ఇంటీరియర్లతో, పూర్తి సరికొత్త టయోటా రూమియన్ కుటుంబ ప్రయాణ అవసరాలకు అనువైన ఎంపికగా నిలుస్తుందన్నారు.పూర్తి నరికొత్త టొయోటా రూమియన్ టయోటా ఐ-కనెక్ట్, స్మార్ట్ఫోన్ స్మార్ట్వాచ్ కనెక్టివిటీ, వైర్లెస్ ఆండ్రాయిడ్ ఆటోతో కూడిన అధునాతన 17.78 సెం.మీ స్మార్ట్ప్లే కాస్ట్ టచ్స్క్రీన్ ఆడియో, యాపిల్ కార్ ప్లే ఆర్కామిస్ సరౌండ్ సెన్స్ వంటి టెక్ ఫీచర్లను అందిస్తోందన్నారు. పూర్తి సరికొత్త టొయోటా రూమియన్ దాని ప్రపంచ-స్థాయి భద్రతా పరికరాలు, సరిపోల్చలేని రీతిలో అమ్మకం తరువాత సేవలు మ ఇబ్బంది లేని యాజమాన్య అనుభవాన్ని అందించే 3 సంవత్సరాలు/1,00,000 కిమీల ప్రామాణిక వారంటీతో వస్తుందని చెప్పారు.

ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోండి

భావనపాడు సర్పంచ్ బుడ్డా మోహన్ రెడ్డి

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సముద్ర తీర ప్రాంతాల్లో ఉన్న మారుమూల ప్రాంతాల్లో ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని భావనపాడు పంచాయతీ సర్పంచ్ బుడ్డా మోహన్ రెడ్డి అన్నారు. రాగోలు జేమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం భావనపాడు లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటువంటి మారుమూల ప్రాంతాలకు అధునాతన వైద్య పరిజ్ఞానం గల వైద్యులు వచ్చి ఉచితంగా తనిఖీలు నిర్వహించడం, ఉచితంగా మందులు సరఫరా చేయడం వంటి సేవలు ఎంతో అమోఘమైనవని ఆయన కొనియాడారు. ఉచిత వైద్య శిబిరంలో షుగర్, బిపి, కిడ్నీ, హార్ట్ , డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, వంటి వ్యాధులు కు సంబంధించిన 470 మందికి ఉచితంగా తనిఖీలు నిర్వహించి మందులు సరఫరా చేశారు. అలాగే శాస్త్ర చికిత్సలకు అవసరమైన వారిని రాగోలు ఆసుపత్రికి రిఫర్ చేసి, ఆయా వ్యాధులు గల వారికి శాస్త్ర చికిత్సలు చేస్తామని వైద్యులు తెలిపారు. రాగోలు జేమ్స్ ఆసుపత్రికి చెందిన వై వైద్యులు డాక్టర్ సమీర్, డాక్టర్ స్వరూప్, డాక్టర్ నీల్ వాస్ తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ బుడ్డ రాజ్యలక్ష్మి, జేమ్స్ ఆసువత్రి ఏరియా సూపర్వై జర్. బి చిన్నారావు, పంచాయతీ వార్డు సభ్యులు స్థానిక వైకాపా నాయకులు పాల్గొన్నారు.

వంశధార పనులుకు నిధులు మంజూరు చేయిస్తా : జెడ్పీటిసి వసంతరెడ్డి

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం 25 ఆర్ మేఘవరం వంశధార కాలువలను సంతబొమ్మాళీ జడ్పీటీసీ పాల వసంత్ రెడ్డి శనివారం పరిశీలించారు. కాలువలు పూడిక, జంగిల్తో నిండిన దృశ్యాలు ఆయన పరిశీలించారు. వంశధార అధికారులు డీఈ. సత్యనారాయణ, జె.ఈ అప్పలరెడ్డి లను నిలదీస్తూ, రైతులు పట్ల ఇంత నిర్లక్ష్యమా అని ప్రశ్నించారు. వెంటనే వంశధార కాలువలు మరమ్మతులు కు జిల్లా కలెక్టర్ తో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానని రైతులకు హామీ ఇచ్చారు. అనంతరం బోరుభద్ర, మేఘవరం కొల్లిపాడు, సున్నపల్లి సర్పంచ్, ఎంపీటీసీ లు, రైతులుతో కలసి బోరుభద్ర జి. జి ఛానల్ నుండి పాలతలగం లోని నూకల కనత వరకు సుమారు 6 కిలోమీటర్ల కాలువ గట్టుపై నడుస్తూ గుర్రపు డెక్క చెట్లు పెరుకుపోవడం పరిశీలించారు. ఎండి పోతున్న పంటపొలాలు చూసి, వంశధార అధికారుల్ని గట్టిగా నిలదీశారు. రైతులకు అన్యాయం. జరగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నక్క చింతామణి బీమారావు, బోరుభద్ర, మేఘవరం, కొల్లిపాడు పంచాయతీ ల సర్పంచ్ లు, బుసకల లక్ష్మీ కాంతం లక్ష్మయ్య, పరపటి సునీతశ్రీనివాస్ రెడ్డి, గోరుసు సవరయ్య, ఎంపీటీసీ బొంగు కొండయ్య, పొందూరు చలపతి, గున్న కృష్ణ, జోగరావు, వసంతారావు, మండల వైకాపా యువజన విభాగం అధ్యక్షులు ముద్దపు ఆనందరావు పాల్గొన్నారు.

మూడు రోజులుగా విద్యుత్ కోతలు : అల్లాడిపోతున్న ప్రజలు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : మండలంలో గత మూడు రోజులుగా రాత్రి 7 గంటల నుండి 11 గంటలవరకు సుమారు 4 గంటలు పాటు విద్యుత్ కోతలు ఉండడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. గత మూడు రోజులుగా సమయంలో పనిలేకుండా విద్యుత్ కోతలు విధించడంలో వినియోగదారులకు అర్థం కాక అల్లాడిపో తున్నారు. వందకు వందలు బిల్లులు కడుతున్న సరఫరాలో ఇలాంటి సమస్యలను విద్యుత్ సిబ్బంది ఎందుకు పరిష్కరించడం లేదో ప్రజలకు అర్థం కావడం లేదని పల్లెవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతినెలా బిల్లులు కట్టాలని ఇంటింటికి మైకుల ద్వారా ప్రచారం చేస్తూ లైన్మెన్లు ఇంజనీర్లతో సహా గ్రామాలకు వెళ్లిబిల్లులు ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. రాత్రివేళలో విద్యుత్ లేకపోవడంతో పగలంతా పొలం పనులు చేసుకొనే కూలీలు, వృద్ధులు, మహిళలు, బాలింతలు, గర్భిణీలు, అప్పుడే పుట్టిన పురిటి పసికందులు, గాలి లేక ఇళ్లలో దోమలతో అల్లాడిపోతున్నారు. ప్రతి రోజు రాత్రి వేళల్లో 4గంటకు పైగా కరెంటు కోత విధించడంలో అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ, ఏమాత్రం చొరవ చూపకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి ఆ చిన్నారులకు, వృద్ధులకు, ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, దీర్ఘకాలిక రోగాలతో మంచంలోని చికిత్స పొందుతున్న వారి పరిస్థితి మరీ ఘోరంగా ఉంది కరెంటు లేకపోతే ఫ్యాన్ లాడవు, కూలర్లు పనిచేయవు, వెలుతురు ఉండదు, ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో ప్రజలు చీకట్లో మగ్గుతూ అల్లాడిపోతున్నారు. ఇప్పటికైన విద్యుత్ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి విద్యుత్ సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వీరసైనికులను స్మరించుకోవాలి

విశాలాంధ్ర - పలాస : స్వాతంత్ర సమరయోధులు, దేశం కోసం ప్రాణాలర్పించిన వీర సైనికులను స్మరించుకోవాలని ఎంపిడివో రమేష్నాయుడు అన్నారు. శనివారం మండలం మాకన్నపల్లి గ్రామంలో మన భూమి మనదేశం కార్యక్రమంలో భాగంగా ఆజాదిక అమృత్ మహెూత్సవ వేడుకల్లో భాగంగా స్వతంత్ర సమరయోధులకు ఘనంగా నివాళ్లు అర్పించారు. ముందుగా జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాజీ సైనికులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని బ్రిటీష్ పాలన నుంచి విముక్తి చేసి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి పెట్టిన స్వతంత్ర సమరయోధుల వీర చరిత్రను ప్రతీ ఒక్కరు తెలుసుకోవాలన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీర సైనికులకు నివాళ్లు అర్పించడమే మన భూమి మనదేశం కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సైని దేశయ్య, పంచాయితీ విస్తరణాధిఆరి మెట్ట వైకుంతరావు, కోరాడ ధనరాజ్, రాపాక చిన్నారావులు పాల్గొన్నారు.

ఓటరు నమోదు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

రిటర్నింగ్ అధికారి వెంకటరమణ

విశాలాంధ్ర - మెళియాపుట్టి : ఓటరు నమోదు ప్రక్రియ సమర్థవంతం చేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటరమణ అన్నారు. శనివారం మర్రిపాడు సి, వెంకటాపురం సచివాలయాల పరిధిలో నిర్వహిస్తున్న ఓటర్ల నమోదు ప్రక్రియను ఆకస్మికంగా సందర్శించి పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్లతో, బిఎల్ఏలతో బిఎల్ఓలు క్షేత్రస్థాయిలో చేపడుతున్న వాటి గూర్చి అడిగి తెలుసుకున్నారు. అలాగే వలసలు పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అంతేకాకుండా ఓటర్ల జాబితా పకడ్బందీగా నిర్వహించడంతో పాటు ఆగష్టు 21వ తేదీలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటరు నమోదు, సవరణలో ఎటువంటి తప్పిదాలు చేసిన వారిపై చర్యలు తప్పవన్నారు. ఈ సందర్భనలో ఆయనతోపాటు తహసిల్దార్, రెవెన్యూ సిబ్బంది తదితరులున్నారు.

గ్లోబల్ వార్మింగ్కు విరుగుడు మొక్కలే

విశాలాంధ్ర - మందస : గ్లోబల్సొ వార్మింగ్ కు విరుగుడు మొక్కలు నాటడమేనని గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు గోపాల్ అన్నారు. శనివారం మండలం సోండిపూడి, గోవిందపురం కూడ లిలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్య క్రమంలో భాగంగా స్థానిక సర్పంచ్ శ్రీ చిచ్చుల నలిని శ్రీనివాసరావు మొక్కను నాటుతూ, మొక్కలు లేకపోతే మనిషికి మనుగడ ఉండదని ,మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన గ్రీన్ ఆర్మీకి సోండి పూడి, పంచాయతీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు శ్రీ బోనెల గోపాల్ మాట్లాడుతూ గ్లోబల్ వార్మింగ్ నుండి రక్షణ పొందాలంటే ఒకే ఒక మార్గం మొక్కలు పెంచడం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గ్రామ వార్డ్ సభ్యులు మిస్కా గణపతి, నగిరి విజయ బాబు, యానాది వాసు, ఉపాధ్యాయులు మిస్కా కృష్ణయ్య, నగిరి. కరుణాకర్, శ్రీనివాసరావు, ఇప్పిలి చంద్రశేఖర్, భడియా, భాస్కరరావు,డ కొత్తపెల్లి ప్రేమ్ చంద్ పాల్గొన్నారు.